18 సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 24 ఫిబ్రవరి 2025 పేజీలు : 9

# విజేతలకు బహుమతులు

## అందజేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23): తెలంగాణ కబడ్డీ అసోసియే షన్ ఆద్వర్యంలో వికా రాబాద్ పట్ట ణం సాకేత్ నగర్ లోని మిగతా 2లో

# క్రికెట్ గ్రౌండ్‌తో క్రీడాకారులకు ప్రోత్సాహం

## క్రికెట్ గ్రౌండ్ ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23):క్రికెట్ గ్రౌండ్ లతో క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహం లభిస్తుందని మాజీమంత్రి మహేశ్వర ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.మహేశ్వరం నియోజకవర్గం లోని జల్ పల్లి మున్సిపాలిటీ వాదే ఉమర్ కాలనీలో మొహమ్మద్ జిలాని, హదీమ్ అహ్మద్, సుల్తాన్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడారంగంపై దృష్టి మరల్చడానికి క్రీడ మైదానాలు ఏర్పాటు చేయడం గొప్ప ప్రయత్నమని అన్నారు. యువత ప్రతి ఒక్కరు అన్ని రంగాల్లో రాణించాలని సబితా ఇంద్రా రెడ్డి తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే సబితా రెడ్డి బ్యాట్ పట్టుకొని సరదాగా కాసేపు క్రికెట్ ఆడారు. మిగతా 2లో

# రామలింగేశ్వరుని దయవల్ల అంతా సుభిక్షం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఘనంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 23): రామలింగేశ్వర స్వామి దయవల్ల ప్రజంలతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో బాగంగా ఆదివారం ఫరూఖ్‌నగర్ మండలం రామేశ్వరం రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పార్వతిపరమేశ్వరుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆలయంలో అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిగతా 2లో



# జోరుగా క్రికెట్ బెట్టింగ్

- రెచ్చిపోతున్న పందెం రాయుళ్లు
- విస్తరిస్తున్న విష సంస్కృతి
- ఆధునిక టెక్నాలజీతో బెట్టింగులు
- ప్రత్యేక యాప్‌ల ద్వారా బెట్టింగ్ నిర్వహణ
- అప్పుల ఊబిలో కూరుకుపోతున్న యువత
- జీవితాలను సర్వ నాశనం చేసుకుంటున్న వైనం
- కొరవడుతున్న పోలీసుల నిఘా



3లో

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23) : మ్యాచ్ జరిగే ప్రతి క్షణాన్ని తమ బెట్టింగ్‌కి అనుగుణంగా మార్చడం, పోలీసులు, నిఘా వ్యవస్థను సైతం కళ్ళు గప్పి క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లు చెలరేగిపోతున్నారు. ఈజీగా డబ్బు సంపాదించాలనే ఆశతో యువత బెట్టింగ్లకు బానిసలవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోతూ తమ జీవితాలను సర్వ నాశనం చేసుకుంటూ ఆత్మహత్యలకు సైతం వెనుకాడడం లేదు. క్రికెట్ మ్యాచ్ లు ప్రారంభానికి వారం రోజుల ముందే నుంచే పబ్లిసిటీ కోసం ఆధునిక టెక్నాలజీని వాడుతూ ప్రత్యేక యాప్లను సైతం రూపొందిస్తూ గప్ చుప్‌గా ఆన్లైన్లోనే అన్ని లావాదేవీలను ముగిస్తున్నారు. తెలిసీ తెలియక ఈ విష సంస్కృతికి యువత బానిసలవుతున్నారు. యువతనే లక్ష్యంగా చేసుకుని చక్రం తిప్పుతున్న బెట్టింగ్ మాఫియాను నియంత్రించడంలో పోలీసు వ్యవస్థ సైతం ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్లు ముగిసేలోగా ఎంతమంది నగదు పోగొట్టుకుని రోడ్డు మీద పడతారు...? ఇంకా ఎంతమంది ఆత్మహత్య చేసుకుంటారు...? ఎన్ని కాపురాలు కూలిపోతాయోనన్న ప్రశ్నలు సర్వత్ర వినిపిస్తున్నాయి.

# పెద్దమూల్ పిహెచ్‌సిలో వసతులు కల్పించరూ ?

- శిథిలావస్థలో వైద్య సిబ్బంది క్వార్టర్స్
- అత్యవసర సమయంలో అందని వైద్యం
- 24 గంటల ఆసుపత్రి 8 గంటలకు కుదింపు
- ఆరు నెలలైనా పూర్తికాని సబ్ సెంటర్ పనులు

5లో



పెద్దేముల్‌లో శిథిలావస్థకు కులిపోయిన వైద్య సిబ్బంది కాటర్స్.

# రామలింగేశ్వరుని దయవల్ల అంతా సుభిక్షం

**మొదటిపేజీ తరువాయి...** అనంతరం ఆలయ ఆవరణలో నిర్వహించిన కళ్యాణోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల్లో భక్తి భావం పెరిగినపుడు సాటి మనిషికి సహాయం చేసే మనస్తత్వం అలవాటు అవుతునందని, ప్రతి ఒక్కరు భక్తి బావాన్ని పెంపొందిచుకుని సమాజానికి అవసరమయ్యే కార్యక్రమాలలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. చెడుకు దూరంగా ఉంటూ ఆద్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటే మానసిక ప్రశాంతత లబిస్తుందన్నారు. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్ పర్సన్ దంపతులు సులోచనా కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ బక్కన్న యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఆశన్నగౌడ్, సంపత్ కమార్, మాజీ ఎంపిటిసి అరుణవెంకట్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, భస్వం, మోహన్ రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, ఎండి ఇబ్రాహిం, బాల్‌రాజ్‌గౌడ్, పురుషోత్తం రెడ్డి, చంద్రశేఖర్, మురళిమోహన్, నెహ్రూ నాయక్, అశోక్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామి జాతర ఉత్సవాల కరపత్రాలు విడుదల

★ ఈ నెల 26న శివరాత్రి నుంచి మొదలై, మార్చి 2 వరకు జాతర ఉత్సవాలు



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23) : మండలంలోని నోముల గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా నిర్వహించే శ్రీ మల్లిఖార్జున స్వామి జాతర ఉత్సవాల కరపత్రాలను గ్రామస్థులు ఆదివారం గ్రామపంచాయతీ వద్ద విడుదల చేశారు. ఈ నెల 26న శివరాత్రి సందర్భంగా రుద్రాభిషేకము, 27న నందికేశ్వరుని సేవా, 28న రథోత్సవము, మార్చి 01న శనివారం రాత్రి అగ్నిగుండాలు, 2 వ తేదిన ఆదివారం రోజున జాతర (గెలుపు) జరుపబడును. ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా, అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పల్లాటి జయానందం, మాజీ ఉపసర్పంచ్ చింతకింది చక్రపాణి, గ్రామస్థులు మోకిల్ల శ్రీనివాస్ రెడ్డి, పల్లాటి యాదయ్య, జంగయ్య, రవీందర్, మంగళారం రాములు, పల్లాటి జగన్, శ్రీనివాస్, గంట కృష్ణ, కారోబార్ దూసరి భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు

## అందజేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..



**మొదటిపేజీ తరువాయి...** గౌలికర్ నర్సింగ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన 34వ సబ్ జూనియర్ అంతర్ జిల్లా బాల, బాలికల కబడ్డీ చాంపియన్ షిప్ ఫైనల్ పోటీల విజేతలకు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు, కోచ్ లు, యువతి, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ గ్రౌండ్‌తో క్రీడాకారులకు ప్రోత్సాహం





**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ అబ్దుల్లా సాధి, మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్, శంషుద్దీన్, దస్తగిరి, అలీ మన్సూరి,మేరాజ్ భాయ్, మతిన్ పటేల్, సయ్యద్ జీ షాన్, మగ్దూం బాయ్, మాహేశ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ, జల్ పల్లి సోషల్ మీడియా కన్వీనర్ సయ్యద్ అబ్బాస్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మామిడిపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23):మామిడిపల్లిలో ఆదివారం ప్రీమియర్ లీగ్ (ఎంపిఎల్) క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంతంలో 45 రోజులపాటు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నమెంట్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా మామిడిపల్లి గ్రామానికి చెందిన నాయకులు ఎడ్ల వాసుదేవా రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో మొత్తం ఏడు జట్లు పాల్గొంటున్నాయి. రెడ్ బుల్స్, మామిడిపల్లి సూపర్ కింగ్స్, నైట్ వాకర్స్, టీం జగన్, బెంగాల్ టైగర్స్, కింగ్ ఫిషర్స్, ఆర్ బీఎం వారియర్స్ తదితర జట్లు ఈ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొంటున్నాయి. విజేతగా గెలిచిన జట్టుకు రూ. 35వేలు, రన్నరఫ్ కు రూ.25 వేలు నగదు బహుమతిని అందించనున్నారు. ఈ సందర్భంగా వాసుదేవారెడ్డి మాట్లాడుతూ. మామిడిపల్లి గ్రామంలో యువకులంతా ఏకతాటిపైకి వచ్చి క్రికెట్ ఆడటం అభినందనీయమన్నారు. రాజకీయాలు గొడవలకు తావు లేకుండా ఆడుతూ క్రీడా స్ఫూర్తిని నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేట్ సుక్క శివకుమార్, నాయకులు ఈరన్ కి విశ్వనాథ్ గౌడ్, మొహమ్మద్ నయీమ్, నరేందర్ యాదవ్, లిక్కి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాభివృద్దికి రూ.1లక్ష 1వెయ్యి విరాళం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 23)ః చేవెళ్ల మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో నిర్వహించిన శివస్వాముల మహాపడిపూజలో మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మిరమణారెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి పాల్గొని శ్రీ భువనేశ్వరి సహిత మల్లికార్జున స్వామి ఆలయాభివృద్దికి రూ.1లక్ష వెయ్యి విరాళం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు భక్తిమార్గంలో నడుచుకోవాలని సూచించారు. ఆధ్యాత్మిక చింతనతో మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. ప్రతిరోజు దైవచింతన అలవర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, నాయకులు శర్వలింగం, ఆంజనేయులుగౌడ్, ఇంద్రాసేనారెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, ప్రవీణ్, అభిషేక్‌రెడ్డి, జయసింహా, అఖిల్, సందీప్, అనంద్, శ్రీతమ్, మాజీ సర్పంచ్ శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, గ్రామస్థులు ఉన్నారు.

## కుంగ్‌ఫులోప్రథమ ద్వితియ రౌండ్‌లలో విజేత



కొందుర్గు, మేజర్ న్యూస్ ( పిబ్రవరి 23) : మండల పరిధిలోని తంగెళ్ళపల్లి గ్రామానికి చెందిన అనున్య కుంగ్‌ఫు పోటీలలో ప్రథమ, ద్వితియ రౌండ్‌లలో విజేతగా నిలిచింది. ఇటివల అదిలాబాద్ జిల్లాలో జరిగిన కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చిన అనున్యకు సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ సందర్బంగా మాస్టర్ రమేష్ మాట్లాడుతూ... కుంగ్‌ఫు నేర్చుకోవడం వల్ల నేటి చిన్నారులు రేపటి పౌరులుగా ఎదిగేవిధంగా దోహదపడుతుందని అన్నారు. చిన్నారి అనున్య చిన్ననాటి నుండి విజయం సాధించడం ఎంతో సంతోషకరం అని అన్నారు. ఆడ పిల్లల వ్యక్తిత్వ వికాసానికి సమాజంలోవారి స్థాయిని పెంచుకోవడానికి దోహదపడతాయి. విద్యార్థుల తల్లిదండ్రులుతమ పిల్లలకు కరాటే తప్పనిసరిగా నేర్పాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యార్థి తల్లి యాదమ్మ, ఉపాద్యాయులు పాల్గోన్నారు.

## గ్రేండిగ్ బెల్టులను అందజేసిన మాజీ మేయర్

▶▶ "ఉత్తమ ప్రతిభ కనబరిచిన సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులకు బెల్టుల తోపాటు మెంమోట్ పంపిణీ" ▶▶ "తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ▶▶ బి ఎం సీ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి"



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 23): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ స్థానిక మున్సిపల్ గ్రౌండ్స్ లో సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు గ్రేడింగ్ బెల్టులను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ పారిజాతా నర్సింహారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు బాలకృష్ణ, మార్షల్ ఆర్ట్స్ గ్రౌండ్ మాస్టర్ జి.నాగరాజు, మాస్టర్ జి.శివ, డి. మంజునాథ్, కే. సంగీత, బాలాజీ అకాడమీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన కీసరగుట్ట

**● నేటి నుండి మార్చి 1 వరకు బ్రహ్మోత్సవాలు**

**● లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం**



ఆంజనేయ స్వామి మహా విగ్రహానికి మెరుగులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కీసర, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 23): కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 24 నుంచి మార్చి 1 వరకు వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు.

**జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు**

బ్రహ్మోత్సవాల నిర్వహణలో జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సమీక్ష నిర్వహించి, భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక క్యూలైన్లు, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

**ఫిబ్రవరి 24, 2025 (సోమవారం)** మాఘ బహుళ ఏకాదశి

ఉ. 11:00 విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, యాగశాల ప్రవేశం, అఖండ జ్యోతి ప్రతిష్టాపన.సా. 4:00 అగ్ని ప్రతిష్టాపన, భేరిపూజ, ధ్వజారోహణ.రా. 7:00 మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం.రా. 8:00 స్వామివారి ఊరేగింపు (కీసరగుట్ట నుంచి కీసర గ్రామానికి).

ఫిబ్రవరి 25, 2025 (మంగళవారం) మాఘ బహుళ ద్వాదశిఉ. 9:00 రుద్రస్వాహకార హోమం.సా. 4:00 జ్వాలార్చన.రా. 9:00 ప్రదోషకాల పూజ, హారతి.రా. 10:00 శ్రీ భవాని శివదుర్గాసమేత రామలింగేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం.

ఫిబ్రవరి 26, 2025 (బుధవారం) మహాశివరాత్రి మహాపర్వదినంఉ. 4:00 మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం.సా. 6:00 సామూహిక అభిషేకం (కల్యాణ మండపంలో).రా. 8:00 నంది వాహన సేవ.రా. 10:00 భజనలు.రా. 12:00 లింగోద్భవకాలంలో స్వామివారికి సంతతధారాభిషేకం.

ఫిబ్రవరి 27, 2025 (గురువారం) మాఘ బహుళ చతుర్దశిఉ. 5:30 మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం.సా. 6:00 సామూహిక అభిషేకాలు.ఉ. 8:00 అన్నాభిషేకం.రా. 7:00 ప్రదోషకాల పూజ, హారతి.రా. 8:00 శ్రీ స్వామివారి విమాన రథోత్సవం.

ఫిబ్రవరి 28, 2025 (శుక్రవారం) మాఘ బహుళ అమావాస్యఉ. 5:30 మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం.ఉ. 8:00 వసంతోత్సవం, పుష్పయాగం.సా. 7:00 ప్రదోషకాల పూజ, హారతి, మంత్రపుష్పం.

మార్చి 1, 2025 (శనివారం) ఉత్సవ సమాప్తిఉ. 5:30 మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం.రా. 11:00 పూర్ణాహుతి, ఉత్సవ సమాప్తి, పండిత సన్మానాలు.

**వీఐపీ దర్శన టిక్కెట్లు ఆన్లైన్‌లో...**

వీఐపీ దర్శనం, అభిషేక సేవలకు జ్ఞ్బుట్బుజల్హ్బుజ్బాఝ్బు.జౌరి.ఞ్ వెబ్‌సైట్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. ఫిబ్రవరి 25, 26, 27 తేదీల్లో స్వామి వారి ప్రత్యేక సేవలకు టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి.

**వేదపారాయణం**

తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహణతేదీ : 24-02-2025 నుండి 01-03-2025 వరకు ఉదయం, సాయంత్రం వేద పారాయణం, శివపంచాక్షరి, శ్రీ సూక్తం, దుర్గాసూక్త, మన్యుసూక్తాది పారాయణాలు జరుగుతాయి. ఈ వైదిక కార్యక్రమాలను తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వేంకటేశ్వర వేద సంస్కృత పాఠశాల, కీసరగుట్ట నిర్వహి స్తుంది.

**భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు**

భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక శిబిరాలు, పార్కింగ్, భద్రత ఏర్పాట్లు చేశారు. లక్షలాది మంది భక్తుల హాజరు ఉంటుందని అంచనా.



భక్తులకు మినరల్ ప్లాంట్



స్వామి వారి లడ్డూ తయారీ





**అన్ని ఏర్పాట్లు పూర్తి:ఆలయ చైర్మన్ నారాయణ శర్మ**



కీసరగుట్ట దేవస్థానం చైర్మన్ నారాయణ శర్మ మాట్లాడుతూ, ఈ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను భక్తులంతా ఆధ్యాత్మిక భావంతో జరుపుకోవాలి. ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా యంత్రాంగం పకడ్బందీగా పనిచేస్తోంది. శివభక్తులంతా స్వామి వారి అనుగ్రహాన్ని పొందాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

# జోరుగా క్రికెట్ బెట్టింగ్

మొదటిపేజీ తరువాయి... సై అంటే సై పందాలకు సై అంటూ చాంపియన్ ట్రోఫీ ప్రారంభమైంది. ఇక బెట్టింగ్ రాయుళ్ల సందడి కూడా మొదలయ్యింది. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు అందరూ ఎంతో ఉత్కంఠ భరితంగా, ఆత్రుతగా ఎదురుచూస్తున్న ఛాంపియన్ ట్రోఫీలో బెట్టింగ్ రాయుళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సన్నద్ధమయ్యా రు. ఫిబ్రవరి 21వ తేదీ నుండి ప్రారంభమైన ఈ పోటీలకు సంబంధించి 19 రోజుల పాటు బెట్టింగ్ రాయుళ్ల ఆనందానికి హద్దులే ఉండవు. మ్యాచ్ ప్రారంభం నుండి క్షణ క్షణం నరాలు తెగే ఉత్కంఠ భరితంగా జరిగే మ్యాచ్లలో జీవితాలను సైతం ఫణంగా పెట్టి బెట్టింగుకు యువత పెద్ద ఎత్తున సన్నద్ధమయింది. జీవితాలు విచ్ఛిన్నమవుతున్న, కుటుంబాలు చెల్లా చెదురై రోడ్డున పడుతున్న పురులు విప్పిన బెట్టింగ్ భూతానికి బలవుతున్న కనీసం మార్పు కూడా కానరావడం లేదు.

**కలిసి వస్తున్న ఆధునిక టెక్నాలజీ :**

పెరుగుతున్న పోటీ ప్రపంచంలో కలిసి వస్తున్న టెక్నాలజీ ఇటు బెట్టింగ్ రాయుళ్లకు, నడిపిస్తున్న క్రికెట్ నిర్వాహకులకు ఎంతగానో కలిసి వస్తుంది. గతంలో బెట్టింగ్ కోసం బార్లలో, ప్రత్యేక రూంలలో, ఓయో రూంలలో ప్రత్యక్షంగా పాల్గొన్న సందర్భాలు ఉంటే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న తరుణంలో సెల్ ఫోన్ లో బెట్టింగ్ సంస్కృతి కొనసాగుతూ వచ్చేది. ప్రస్తుతం ఆధునిక టెక్నాలజీ మరింత పెరిగిపోతున్న నేపథ్యంలో వేల సంఖ్యలో పుట్టుకొస్తున్న బెట్టింగ్ యాప్ లు నెట్ ఇంట్లో బెట్టింగ్ రాయులకు కలిసి వస్తున్నాయి. ఎక్కడికి వెళ్లకుండా, ఉన్న ప్రాంతంలోనే మనకు నచ్చిన యాప్ ద్వారా మన అదృష్టాన్ని పరీక్షించుకునే అవకాశం లభిస్తుంది. అప్పుల ఊబిలో కూరుకుపోతున్నప రోజుకు ఆ రోజు తమ అదృష్టాన్ని పరిష్కరించుకునేందుకు కొత్త అప్పులు చేయడం, ఉన్న ఆస్తులు తాకట్టు పెట్టడం అదృష్టాన్ని పరిష్కరించుకోవడం నేటి యువతకు అలవాటుగా మారింది. బలహీనతగా మారిన బెట్టింగ్ తో బెట్టింగ్ మాఫియా మాత్రం కోట్లకు పడగలెత్తుతోంది.




**విస్తరిస్తున్న విష సంస్కృతి :**

నిన్న మొన్నటి వరకు పట్టణాలకే పరిమితమైన ఈ బెట్టింగ్ సంస్కృతి ప్రస్తుతం వీధి, వాడ, పల్లె అని తేడా లేకుండా గ్రామ గ్రామాలకు సైతం పాకింది. సాంకేతిక పరిజ్ఞానం మరింత విస్తరిస్తున్న రోజుల్లో ఈజీ మనీకి అలవాటు పడుతున్న ఎంతోమంది ఈ బెట్టింగ్ సంస్కృతికి బానిసలై కుటుంబాలను సైతం రోడ్డున పడేస్తున్నారు. మ్యాచ్ ప్రారంభం నుండి టాస్ ఎవరు గెలుస్తారు...?, ఎవరు ముందు బ్యాటింగ్ చేస్తారు...?, ఎవరు ముందు బౌలింగ్ వేస్తారు...? ఈ బెట్టింగ్ ప్రతి బాలు ప్రతి ఓవరు, ప్రతి రన్ను, ప్రతి వికెట్టు ప్రతి గంట కీలకంగా మారుతోంది. వీటితో పాటు ఛాంపియన్ ట్రోఫీలో ఎవరు విజేతగా నిలుస్తారు...? సెమీఫైనల్స్ ఎవరు వస్తారు...? ఫైనల్స్ కి ఎవరు చేరుకుంటారు...? అని ఇలా ప్రతి అంశంలోనూ యువతను ఆకర్షించే విధంగా యాప్ లను ప్రత్యేకంగా తయారుచేసి బెట్టింగ్ రాయాళ్లను ఆకర్షిస్తున్నాయి.

**కొరవడుతున్న నిఘా...:**

గతంలో క్రికెట్ మ్యాచ్లు జరుగుతున్న సందర్భంలో పోలీసు వ్యవస్థ కాస్త కఠినంగానే వ్యవహరిస్తూ బెట్టింగ్ జరిగే ముఖ్య ప్రదేశాలైన హెూటల్స్, రెస్టారెంట్లు, బార్లు ఇలా కీలక ప్రదేశాలపై కట్టుదిట్టమైన నిఘాను ఏర్పాటు చేసేవారు. అలాగే బ్యాక్ బెట్టింగులు నిర్వహిస్తున్న వారితో పాటు వారి వద్ద ఉన్న సమాచారాన్ని కనుగొని అక్రమంగా బెట్టింగ్ నిర్వహిస్తున్న మాఫియాపై ప్రత్యేక నిఘా ఉంచి వలపన్ని సైతం పట్టుకునేవారు. అయితే ప్రస్తుతం ఆధునిక టెక్నాలజీ అరచేతులకు వచ్చిన సందర్భంలో బెట్టింగ్ నిర్వహించుకునేవారు ఎక్కడ...? ఎప్పుడు ఎలా ఉంటున్నారో అన్న నిఘా ప్రస్తుతం కొరవడుతోంది. ఎక్కడో విదేశాల నుండి ఆపరేట్ చేస్తు యాప్ ల్లో యువత బెట్టింగులు కాస్తూ తీవ్రంగా నష్టపోతోంది. మార్కెట్లోకి వచ్చిన కొత్త క్రికెట్ బెట్టింగ్ యాప్‌లపై పోలీసులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# ఒయో... ఇండ్ల మధ్య ఎందయ్యో

**● ఓయో రూమ్ ఏర్పాటుపై కాలనీ వాసుల ఆందోళన ● అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని ఆరోపణ**




కీసర,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,23): నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామం, షిరిడి సాయి కాలనీ వాసులు ఆదివారం ఓయో రూమ్ తొలగించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. కాలనీ వాసుల వెల్లడించిన వివరాల ప్రకారం, ఇటీవల కాలంలో కాలనీలో ఓయో రూమ్ ఏర్పాటు చేయడంతో అక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఈ పరిణామం స్థానికులను తీవ్రంగా కలవరపెడుతోంది. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు ఆ మార్గం గుండా ప్రధాన రహదారి వైపు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ, ఈ ఓయో రూమ్ ఎలాంటి అనుమతులు లేకుండానే నడుస్తోందని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్, పోలీసు అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని, కాలనీలోని ఓయో రూమ్‌ను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అవసరమైతే అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.ఈ ధర్నాలో షిరిడి సాయి కాలనీ ప్రెసిడెంట్ నరేష్ కుమార్, సభ్యులు జగన్ రెడ్డి, గొంగళ్ల కృష్ణ, చంద్రశేఖర్, జయపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, సాయికుమార్, వెంకన్న, వెంకటేష్, దేవేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి సహా కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా ఈదమ్మ, పోచమ్మ దేవతల విగ్రహప్రతిష్టాపణోత్సవాలు

## ముఖ్య అతిధిగా హాజరై పూజలు నిర్వహించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 23): మాడ్గుల మండలం కలకొండ గ్రామంలో చింతపల్లి వెంకటయ్యగౌడ్, ఉమాదేవి దంపతుల ఆధ్వర్యంలో ఈదమ్మ, పోచమ్మ దేవతల విగ్రహప్రతిష్టాపణోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై కలకొండ మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు గౌర్రె రవీందర్‌రెడ్డి, ఉత్సవ నిర్వాహకులు, స్థానిక నాయకులతో కలిసి గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణదాత, ఉత్సవ నిర్వాహకులు చింతపల్లి వెంకటయ్యగౌడ్, ఉమాదేవి దంపతుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఇతర నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ గ్రామదేవతల ఆలయాల అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు

## –మాజీ ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి – పర్మన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 23): క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడాలయని మాజీ ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కేవీ రంగారెడ్డి గ్రౌండ్‌లో బీజేపీ యువనాయకులు పెద్దోళ్ల దయాకర్ తన తండ్రి జ్ఞాపకార్ధంగా పర్మన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డితో కలిసిమాజీ ఎంపీపీ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుడ్యానికి దోహదపడుతాయన్నారు. క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చని తెలిపారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, నేటి ఓటమి, రేపటి విజయానికి నాంది అని తెలిపారు. క్రీడాకారులు ప్రతిభ చాటి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా యువతలోని ప్రతిభ వెలికి వస్తుందన్నారు. పర్మన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ పెద్దోళ్ల దయాకర్ మాట్లాడుతూ.... క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన తండ్రి జ్ఞాపకార్ధంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్మన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవ కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ యువ నాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు గాంధీ, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, ప్రవీణ్, క్రీడాకారులు ఉన్నారు.

# ప్రతిభకలిగిన క్రీడాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి

## – కొత్తూర్ మున్సిపాలిటి యువనేత తుప్పర రవీందర్

కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 23): ప్రతిభకలిగిన క్రీడాకారులకు పాలక ప్రభుత్వాలతో పాటు ప్రతి ఒక్కరు తమవంతు ప్రోత్సాహమందించాలని కొత్తూర్ మున్సిపాలిటి యువనేత తుప్పర రవీందర్ కోరారు. గ్రామీణ క్రీడాకారులంతా తమలోని ప్రతిభాపాతవాలను చాటి జాతీయ, అంతర్జాతీయస్థాయిలకు ఎదగాలని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మున్సిపాలిటి ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం ఎదుట ఆదివారం తుప్పర రవీందర్ సొంత నిధులతో క్రీడాకారులకు వాలీబాల్ కిట్, ఐమాక్స్ లైట్స్,కుర్చీలు సమకూర్చడంతో పాటు క్రీడాకారులకు ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆయన అన్నారు. క్రీడాకారులకు తనవంతు సంపూర్ణ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. అనంతరం క్రీడాకారులు యువనేత తుప్పర రవీందర్‌ను శాలువాలతో ఘనంగా



సత్కరించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రోళ్ల లక్ష్మయ్య, బి. సురేందర్, జి.నవీన్, జి. వినోద్, టి.అనిల్, బి. నాగేష్, చింటూ ,క్రీడాకారులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి మంచి మార్కులు సాదించాలి : ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 23): పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాదించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్ నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం ఏఐఎస్ఎఫ్ షాద్‌నగర్ డివిజన్ సమితి ఆద్వర్యంలో సంక్షేమ వసతి గృహాలను సంద ర్శించారు. ఇందులో బాగంగా పట్టణంలోని ఎస్సి ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు తమ హక్కుల గురించి తెలుసుకుని ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. మూడనమ్మకాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవడంతో పాటు సమాజంలో చైతన్యం కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు నరేశ్ రాథోడ్, సహాయ కార్యదర్శి సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేయండి

## మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన షేక్ అఫ్జల్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23):రంజాన్ మాసం పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీలో మౌలిక వసతులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జల్ పల్లి బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు షేక్ అఫ్జల్ మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ ను కోరారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో ఉపాధ్యక్షుడు హుస్సేన్ తో కలసి కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ అఫ్జల్ మాట్లాడుతూ. పవిత్రంగా జరుపుకునే రంజాన్ మాసంలో మున్సిపాలిటీ బస్తీలలో, కాలనీలలో స్ట్రీట్ లైట్లు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. రహదారులపై మురుగునీరు, చెత్త చెదారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మసీదుల వద్ద క్లీనింగ్ చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, మసీదుల వద్ద నీటి సమస్య లేకుండా చూడాలని అన్నారు. ఈ మేరకు స్పందించిన కమిషనర్ రంజాన్ మాసంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

# గురుకుల పాఠశాలలకు ప్రవేశ పరీక్ష ప్రశాంతం




కొందుర్గు, మేజర్ న్యూస్ : కొందుర్గు మండల కేంద్రం శివారులోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలోఆదివారం గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష ప్రశాంతగా ముగిసింది. కొందుర్గు ఎస్సీ గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష ఎలాంటి ఆటాంకాలు జరగకుండా పోలీస్ నిబందనలతో పరడ్బందీగా నిర్వహించారు.

# శ్రీశైలం బయలు దేరిన శివస్వాములు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( పిబ్రవరి 23 ) : శివ స్వాములు పవిత్రమైన మనస్సుతో శివున్ని ఆరాధిస్తూ ధీక్షలతో శ్రీశైలం బయలు దేరారు. ఆదివారం కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్ శివస్వాములు పరమేశ్వరుని స్మరిస్తూ భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. అనంతరం గురుస్వామి కమ్మరి భూపాలచారి ఆద్వర్యంలో శివ స్వాములు జ్యోతి ఇరుముడి కట్టి శ్రీశైలం బయలు దేరారు. ఈ కార్యక్రమంలో నర్సిములు, యదవరెడ్డి, నరేష్,సాయి, గ్రామస్తులు పాల్గోన్నారు.

# యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23):యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం పహాడి షరీఫ్ గ్రామం చార్మినార్ మసీదు వెనుక వైపు ఉంటున్న సఫియా బేగం కు ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఆమె చిన్న కుమార్తె తహ్సిన్ ఫాతిమా అలియాస్ హీనా(23) ఏడవ తరగతి వరకు చదువుకొని ఇంట్లోనే ఉంటుంది. ఈనెల 22న సాయంత్రం నాలుగు గంటలకు కుటుంబ సభ్యులు చార్మినార్ లో షాపింగ్ కు వెళ్లగా, తహ్సిన్ ఫాతిమా ఇంట్లోనే ఉంది. రాత్రి 11 గంటలకు కుటుంబ సభ్యులు ఇంటికి తిరిగి వచ్చి చూడగా, ఇంట్లో తన కుమార్తె కనిపించలేదు. దీంతో సఫియా బేగం తన కుమార్తె గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, ప్రయాణ స్థలాలలో వెతికిన ప్రయోజనం లేకపోయింది. తన కూతురు హిందీ భాష మాత్రమే మాట్లాడుతుందని, తగు చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# పెద్దేముల్ పీహెచ్‌సీలో వసతులు కల్పించరూ...?

- శిథిలావస్థలో వైద్య సిబ్బంది క్వాటర్స్
- అత్యవసర సమయంలో అందని వైద్యం
- 24గంటల ఆసుపత్రి ఎనిమిది గంటలకు కుదింపు
- ఆరు నెలలైన పూర్తికాని సబ్‌సెంటర్ పనులు



:పెద్దేముల్‌లో శిథిలావస్థకు కులిపోయిన వైద్య సిబ్బంది కాటర్స్.

పెద్దేముల్, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 23): ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతుల లేమితో వైద్య సిబ్బంది రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గతంలో పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్‌లు, వారికి క్వాటర్స్, 24గంటల వైద్యంతో పాటు ఇతర అన్ని వసతులు అందుబాటుల్లో ఉండేవి. ప్రస్తుతం వైద్య సిబ్బందితో పాటు, సిబ్బంది క్వాటర్ కూలి పోవడంతో వైద్య సిబ్బంది ఉండేందుకు పట్టణాల బాట పట్టారు.దీంతో అత్యవసర సమయంలో వైద్యులు అందుబాటుల్లో లేక ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించవలసిన సరిస్థితి.పెద్దేముల్ మండలంలో 30 రెవెన్యూ గ్రామాలు, 37 గ్రామ పంచాయతీలు, సుమారు 44వేల పైగా జనాభా ఉంది.ఇక్కడి ప్రజలకు పెద్దేముల్ పీహెచ్‌సీనే పెద్ద దవఖానా.అయితే కొంత మంది వసతుల లేమిని దృష్టిలో ఉంచుకోని వైద్యం కోసం తాండూరు, వికారాబాద్ జిల్లా ఆసుపత్రులకు వెళుతున్నారు.అలాగే పెద్దేముల్ మండలం కర్ణాటక రాష్ట్రం సరిహద్దులో ఉండటంతో కొంత మంది కర్ణాటక రాష్ట్ర గిరిజనులు కుంచారం, షాదీపూర్‌ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు.గతంలో 24గంటల వైద్యం, వారంలో రెండు సార్లు కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు, పెద్దేముల్, బంట్వారం, కోటపల్లి, ధారూర్‌మండలంతో పాటు ఇతర గ్రామాల ప్రజలు కుటుంబ నియంత్రణకు అధికంగా వచ్చేదని, ఇద్దరు డాక్టర్‌లు, పూర్తి స్థాయిలో సిబ్బంది ఉండేది. ప్రస్తుతం 24గంటల వైద్య సేవలను గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉయదం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కుదించడంతో వైద్యులు - సిబ్బంది ఎప్పుడు వస్తారో... ఎప్పుడు పోతారో ... తెలియని పరిస్థితి ఉందని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. గత 10 రోజుల



మూత బడిన కుటుంబ నియంత్రణ కేంద్రం.

క్రితం పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబులెన్స్ ప్రారంభోత్సవం సమయంలో వచ్చిన స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డికి ఈ విషయాన్ని పలు గ్రామాల ప్రజలు తెలుపడంతో 24గంటల వైద్య సేవలు అందేల కృషి చేస్తానని హమి ఇచ్చారు.అంతేగాకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన వారికి వైద్యం సక్రమంగా ఉందేల చుడాలని వైధ్యులకు సూచించారు. ప్రస్తుతం పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరుకు మాత్రమే తప్ప అత్యవసర సమయంలో వైద్యం అందటం లేదని అడ్కిచెర్ల, నాగులపల్లి, రుద్రారం, తట్టెపల్లి, పాషాపూర్, మన్‌సాన్‌పల్లితో పాటు పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.

### ★ పూర్తి స్థాయిలో వసతులు కల్పించాలి...

పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గటంల వైద్యంతో పాటు పూర్తి స్థాయిలో వసతులు కల్పించాలి. వైద్యులకు, సిబ్బందికి నిర్మించిన క్వాటర్స్‌లు పూర్తిగ శితిలావస్థకు చేరుకోవడంతో వాటి స్థానంలో కొత్త క్వాటర్స్‌లను ఏర్పాటు చేయాలి. పాడు బడిన కుటుంబ నియంత్రణ స్థానంలో మళ్లీ కుటుంబ నియంత్రణ జరిగేల చర్యలు తీసుకోవాలి. మండల కేంద్రంలో సబ్ సెంటర్ పనులు త్వరలో పూర్తి అయ్యేల అధికారులు చర్యలు తీసుకోవాలి.అప్పుడే మారు మూల గ్రామాల ప్రజలకు ప్రభుత్వం వైద్యం అందుతుంది.రాత్రి సమయంలో అత్యవరం ఉంటే ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించవలసి వస్తుందని పలు గ్రామాల ప్రజలు అర్టున్నారు. ఇప్పటికైన అ ది కా ౦ ు ల ు , పాలకులు చర్యలు తీసుకోని పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



పాడు బడిన సిబ్బంది క్వాటర్స్.

**ఆసుపత్రికి అప్‌గ్రేడ్ చేయాలి**
**: శ్రీనివాస్‌రెడ్డి, నాగులపల్లి**



పెద్దేముల్ ప్రాథమిక ఆరగో కేంద్రంలో అన్ని వసతులు కల్పించాలి .ఆరు పడగల నుండి 30 పడగల ఆసుపత్రిక ఆప్‌గ్రేడ్ చేయాలి.24 గంటల పాటు వైద్య సేవలు, పూర్తి స్థాయిలో సిబ్బంది ఉండేల చర్యలు తీసుకోవాలి. గతంలో కుటుంబ నియంత్రణ చేయడంతో మెదటి స్థానంలో పెద్దేముల్ మండలం నిలచింది. మళ్లీ ఆలా పీహెచ్‌సీలో అన్ని వసతులు కల్పించేల చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం ఉన్న థియోటర్ కూడ మూత పడింది.

**సబ్ సెంటర్ పూర్తి అయ్యేలా చుడాలి**
**: శ్రీను - దుగ్గాపూర్**



పేరుకు మాత్రమే పెద్దేముల్ మండల కేంద్రం. కనీసం సబ్ సెంటర్ కూడ లేదు. పంచాయతి భవనంలో సబ్ సెంటర్ కొనసాగుతుంది. ప్రభుత్వం మంజురు చేసిన సుమారు ఏడాది అవుతున్న నేటికి పనులు పూర్తి కాదు. ప్రస్తుతం పనులు పూర్తి కాక అర్ధాంతరంగా పనులు నిలచిపోయాయి. ఈ విషయాన్ని ఎవరికి అడగిన త్వరలో పనులు అవుతాయని చెప్పడం తప్ప వాటి గురించి ఎవరు పట్టించుకోరు. వెంటనే పూర్తి చేయాలి.

# అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తే కఠిన చర్యలు....

- టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్
- ఎర్ర మట్టి అక్రమ రవాణా పైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 23):
అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ హెచ్చరించారు.జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం మేరకు మోమిన్ పేట్ మరియు నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్స్ పరిధిలలో అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్నా మూడు ట్రాక్టర్ లు, మూడు టిప్పర్ లారీలు మరియు ఎర్రమట్టిని త్రావ్వుతున్న రెండు జేసీబీ లను సిజ్ చేసి ఆయా పోలీస్ స్టేషన్స్ లలో కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు.మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవరంపల్లి గ్రామ శివారులో అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి ఎర్ర మట్టి తరలిస్తున్నా మూడు ట్రాక్టర్ లు,ఒక జేసీబీని సిజ్ చేసి మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన పేర్కోన్నారు.నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్కతల గ్రామ శివారులో అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి మూడు ఎర్రమట్టి తరలిస్తున్నా టిప్పర్ లారీలను, ఒక జేసీబీ ని సిజ్ చేసి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.




## అంగరంగ వైభవంగా
# శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

- హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23)ః తూము కుంట మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. భక్తుల కోలాహలంతో ఆలయ పరిసరాలు మారుమోగాయి.ఈ మహోత్సవంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రత్యేకంగా హాజరై స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నరసింహ యాదవ్, ఆర్టీఏ మెంబర్ బీమిడి జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎద్దు నాగేశ్ యాదవ్, బి. చంద్రశేఖర్ యాదవ్, సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామిడి శశిధర్ రెడ్డి, తుంకి రమేష్, యాదవ సంఘాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.స్వామివారి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ భక్తులకు ప్రత్యేక సేవలు అందించింది.

# భక్తి మార్గమే సన్మార్గం వైపు నడిపిస్తుంది

- మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23)ః భక్తి మార్గము మానవుని సన్మార్గం వైపు నడిపించడం లో కీలకపాత్ర పోషిస్తుందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలో ని శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి యుత వాతావరణంలో ఎలాంటి సమస్యకైనా పరిష్కారం జరుగుతుందని, మల్లన్న దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ బి చంద్రశేఖర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు రాజు యాదవ్, నర్సింగ్ గౌడ్, సురేష్ నాయకులు భరత్ సింగ్, పన్నాల వీరారెడ్డి, వంగ వెంకట్ రెడ్డి, బండి నవీన్ గౌడ్ యాదవ సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి..

- పొలం పనిలో విషాదం

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23)ః వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతు విషాదాంతం! పొలంలో మందు చల్లుతున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన షామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం, మూడు చింతలపల్లి మండలం అనంతారం గ్రామానికి చెందిన బుద్ధి వెంకటేష్ (40) తన కుమారుడు సృజన్‌తో కలిసి పొలానికి వెళ్లాడు. పని చేస్తున్న సమయంలో అల్యూమినియం గంప పైన ఉన్న విద్యుత్ తీగలకు తగలడంతో ఒక్కసారిగా షాక్ కొట్టి కిందపడిపోయాడు.వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ఆయన మృతిచెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఇలాంటి ప్రమాదాల నుంచి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



మృతుడి ఫైల్ (ఫొటో).

# లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్లో విద్యతోపాటు అన్ని రంగాలల్లో రాణిస్తాం

- "లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ యాజమాన్యం"
- "నేటి విద్యార్థులు ప్రతి విషయాన్ని దగ్గర నుండి పరిశీలిస్తున్నారు..."
- "ప్రముఖ కిడ్నీ వైద్యులు డాక్టర్ రాధాకృష్ణ పాటిల్"





బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 23): లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో విద్య తో పాటు అన్ని రంగాలలో అన్ని విషయాలలో ముందుంటామని, నేటి సమాజంలో విద్యార్థిని విద్యార్థులు చాలా దగ్గరగా ప్రతి ఒక్క విషయాన్ని పరిశీలిస్తున్నారని విచ్చేసిన అతిథులపాటు లార్డ్స్ గ్రూప్ ఆఫ్ యజమాన్యం పేర్కొన్నారు. నాటి తరానికి నేటి తరానికి కావలసిన ఒకే ఒక వ్యత్యాసం ఏమిటంటే మొబైల్ ఫోన్ నుండి దూరం ఉంచి పిల్లలను పెంచాలని తల్లిదండ్రులకు సూచించారు. శనివారం నాడు లార్డ్స్ స్కూల్ ఆర్ ఎన్ రెడ్డి నగర్ లో ఉన్న శ్రీ విద్యా వాణి హైస్కూల్లో రిథం- 2025 వార్షికోత్సవాన్ని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం చైర్మన్ సిద్దాల బీరప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విచ్చేసిన అతిధులు పలువురు మాట్లాడుతూ.... తల్లిదండ్రులు పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ తాజా మాజీ కార్పొరేటర్లు కీసర గోవర్ధన్ రెడ్డి, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, దోమలపల్లి రాజకుమార్, ఉయ్యాల నవీన్ గౌడ్, పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... లార్డ్స్ విద్యా సంస్థ 20 సంవత్సరాలు మాకండ్ల ముందే కొనసాగుతూ ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులకు చదువు నేర్పి ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ఒక మెట్టుగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ సిద్ధాల వీరప్ప మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విద్యార్థి భవిష్యత్తును ఎంతో ముందుకు తీసుకొని వెళ్లడంలో సఫలీకృతం అవ్వడానికి కారణభూతుల్లాగా ఆ దేవుడు మాకు అవకాశం ఇచ్చాడు అని తెలిపారు. అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూలు వైస్ చైర్మన్ బెర్లా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... లార్డ్స్ స్కూల్లో విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించే విషయాలను ముందు ఉంటామని తెలిపారు. అదేవిధంగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ.... విద్యా అనేది నిరంతరమైన ప్రక్రియ అని తెలుపుతూ మా దగ్గర ఉన్న ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిలా కష్టపడుతూ విద్యార్థులతో మమేకమై విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయలలో సఫలీకృతుల అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీన్ సతీష్ కుమార్, ఆర్ ఎన్ రెడ్డి నగర్ బ్రాంచ్ ప్రిన్సిపల్ కిషన్రావు, ఇన్చార్జి చంద్రకళ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు వాయిదా



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 23): ఈ నెల 24,25 తే దీలలో నిర్వహించతలపెట్టిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను వాయిదా వేస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రణయ్ వెల్లడించారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల సమయం కావడంతో వాటిని దృష్టిలో పెట్టుకుని జిల్లా మహాసభలను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. పరీక్షల అనంతరం అందరి ఆమోదంతో పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఫ్ఐ జిల్లా ఉపాద్యక్షులు శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షుడు ఆర్తిక్, నాయకులు శివశంకర్, అశోక్, వినయ్, విశాల్, ముకేశ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 23): కడ్తాల మండల కేంద్రానికి చెందిన తట్టెపల్లి కిష్టమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఆదివారం ఉదయం మృతిచెందింది.. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి స్థానిక నాయకులతో కలిసి కిష్టమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబాన్ని పరామర్శిం అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చి 4,500 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీతో పాటు మండల పరిధిలో ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా తామున్నామని, బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, నాయకులు చెన్నయ్య, కాశయ్య, జంగయ్య, సురేష్ తదితరులు ఉన్నారు.

# కంపోస్టింగ్, ఘన వ్యర్థాల నిర్వహణలో నూతన పద్ధతులను అనుసరించాలి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 23) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి డ్రై రిసోర్స్ సెంటర్ లో కంపోస్టింగ్, ఘనవ్యర్థాల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగిందని మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం పురపాలక సంఘు జాయింట్ డైరెక్టర్ సంధ్య, సి డి ఓ హేమలత పర్యవేక్షణలో 11 పురపాలక సంఘాల కమీషనర్లకు, పారిశుద్ధ్య ఇన్స్పెక్టర్లకు, పర్యావరణ ఇంజనీర్లు,వార్డు అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపోస్టింగ్, ఘనవ్యర్థాల నిర్వహణలో నూతన పద్ధతులను అనుసరించాలన్నారు.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆధునిక పద్ధతులలో పారిశుద్ధ్యంలో అనుసరించాల్సిన పద్ధతులు, తడి, పొడి, హానికర చెత్తలను వేరు చేసే విధానంపై అధికారులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.చెత్తతో సంపదను సృష్టించడం, తక్కువ ఖర్చుతో చెత్తను ప్రాసెసింగ్ చేయు విధానం, తడి చెత్తతో సంపదను సృష్టించే లాభాలు, ఘనవ్యర్థాల నిర్వహణలోని కొత్త పద్ధతులను వివరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ కో ఆర్డినేటర్ ఫణి, జోగిపేట్, పీర్జాదిగూడ, నిజాంపేట్ ,నాగారం, మీర్పేట్, జవహర్ నగర్, గుండ్లపోచంపల్లి, దమ్మాయిగూడా, బొల్లారం ఆదిభట్ల, బడంగ్ పేట్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో విద్యార్థుల భాగస్వామ్యం అవసరం...



మొయినాబాద్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 23): దేశాభివృద్ధిలో యువకులు, విద్యార్థులు భాగస్వాములు కావాల్సిన అవసరముందని మేడిపల్లి గ్రామ సీనియర్ నాయకుడు సామాజిక సేవా కార్యకర్త కొత్తపల్లి సురేందర్ పేర్కొన్నారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో కొత్తపల్లి సురేందర్ అధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని మూడు రోజుల పాటు ' నిర్వహించిన క్రికెట్ టోర్ని అదివారం ముగిసింది. ఈ ముగిం పు కార్యక్రమంలో సురేందర్ పాల్గోని మొదటిస్థానంలో విజేతగా నిలిచిన జట్టుకు తన సొంతడబ్బులతో బహుమతులు, షీల్డులను ప్రధానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువకులు, విద్యార్థులు భాగస్వాములు కావాల్సిన అవసరముందని చెప్పారు. యువత ఆసక్తి ఉన్న అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సమానం గా తీసుకోవాలని తెలిపారు. క్రీడల పోటీలు నిర్వహించడం ద్వారా మంచి స్నేహపూర్వక వాతవరణం పెరుగుతుందని అందుకోసమే పోటీలను తన సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. గ్రామానికి సేవా చేయడానికి తన వంతు కృషి చేస్తానని భగవంతుని ఆశీస్సులు తనకు ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మండలంలో మేడిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని గ్రామస్థులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నవీన్ తో పాటు గ్రామస్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలి : డా.మల్గారి వైభవ్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 23)ః ఉచిత వైద్య శిబిరం పేదల ఆరోగ్యం పరిరక్షణకు దోహదపడుతాయని డా.మల్గారి వైభవ్‌రెడ్డి (ఎంఎస్ అర్థోపెడిక్స్) అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఊరెళ్ల గ్రామంలో టీఎక్స్ ఆసుపత్రి వారి సౌజన్యంతో డా.మల్గారి వైభవ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో వివిధ రోగాల నుంచి బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ద చూపాలన్నారు. వేసవికాలం ఉన్నందున వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు వైద్యుల సలహాలు, సూచనలు తప్పకపాటించాలన్నారు. ఉచిత వైద్య శిబిరాల్లో ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో రోగాన్ని గుర్తించి వైద్యం చేసుకోవచ్చన్నారు.ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, ఊరెళ్ల మాజీ సర్పంచులు జహంగీర్, నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ విఠలయ్య, నాయకులు శర్వలింగం,శ్రీనివాస్, జయసింహ తదితరులు ఉన్నారు.

# సేవ కార్యక్రమలల్లో దూసుకపోతున్న వ్యాపార వేత్త ముజీబ్ ఖాన్

- తనదైన శైలిలో ముందుకు సాగుతున్న ముజీబ్
- అంబేద్కర్ విగ్రహంకు రెండు లక్షల 70వేలు ఇస్తానన్న ముజీబ్
- తోచిన విదంగా సేవ చేస్తా: ముజీబ్ ఖాన్ వెల్లడి



విరాళం ఇస్తున్న దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 23): వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ముజీబ్ ఖాన్ సేవ కార్యక్రమాలల్లో ముందుకు దూసుక పోతున్నారు. తాండూరుకు చెందిన ముజీబ్ ఖాన్ అంచలంచెలుగా బాగా ఎదిగి ఇప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారంలొ బాగా ఎదిగారు. హైదరాబాద్ నగరంలో ప్రముఖ వ్యాపారుల్లో ముజీబ్ ఖాన్ కూడా ఒక్కరిగా ఉన్నారు. కొన్ని రోజుల నుండి తాండూరులొ కూడా సేవ కార్యక్రమా లకు శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగానే ఆదివారం నాడు తాండూరులొ జరిగిన వివిధ కార్యక్రమాల్లో ముజీబ్ పాల్గొన్నారు. తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు ముజీబ్ ఖాన్ ను కలిసి అంబేద్కర్ విగ్రహం కోసం ఆర్థిక సహాయాన్ని కోరారు. వారు కోరిన వెనువెంటనే కొత్త విగ్రహం కోసం రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు ఇస్తా అని ప్రకటించారు. దింతో అంబేద్కర్ సంఘం ప్రతినిధులు ఖాన్ కు ధన్యవాదములు తెలిపి ఘనంగా సన్మానం చేశారు. గత ఇరవై రోజుల క్రితం కూడా ముజీబ్ ఖాన్ తాండూరులొ పెద్ద సమావేశం ఏర్పాటు చేసి తన సహకారంతో నిర్మించిన మసీదును, ప్రారంభం చేసి ముస్లిం మత గురువులకు ఇళ్ళ స్థలాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, సీఎం సోదరుడై న తిరుపతి రెడ్డి లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముజీబ్ ఖాన్ మాట్లాడుతూ తనకు తోచిన విదంగా సేవ కార్యక్రమాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏ.ఎస్, జీఎంకే, చార్టెబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ సేవ కార్యక్రమలకు శ్రీకారం చుట్టినట్లు ముజీబ్ ఖాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం ప్రతినిధులు మాజీ సర్పంచ్ బాల్ రామ్, అంజిలప్ప, జనార్దన్, వంశీ కృష్ణ, శ్రీకాంత్, శ్రీనివాస్, బాల్ రాజ్, నర్సిములు,అరిగే శ్రీనివాస్ గోశాయి శ్రీనివాస్, తో పాటు ముస్లిం పెద్దలు తదితరులు ఉన్నారు.


ముజీబ్ ను సన్మానం చేస్తున్న యూత్

# అంకిత సంస్థ ఆధ్వర్యంలో వన భోజనాలు....

- పోలేపల్లి గ్రామంలో ఘనంగా వన భోజనాలు
- హాజరైన అంకిత సంస్థ డైరెక్టర్ నవీన్ కుమార్



వన భోజనాలు చేస్తున్న అంకిత సంస్థ ప్రతినిధులు.

పరిగి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23):
అంకిత స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా టీం ఆధ్వర్యంలో ఆదివారం పోలేపల్లి గ్రామంలో వన భోజనాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి అంకిత సంస్థ డైరెక్టర్లు నవీన్ కుమార్, మల్లారెడ్డి స్టేట్ కోఆర్డినేటర్ డానియల్, పరిగి మాజీ జెడ్పిటిసి సభ్యులు పి చంద్రయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వనభోజనాలలో అందరితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. సిబ్బందితో కలిసి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, టీం సభ్యుల ందరూ ఇలాగే కలిసిమెలిసి పనిచేస్తూ కార్మికుల అందరితో కలిసి మెలిసి ఉండాల ని, కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, మహబూబ్నగర్ జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్లు అంజద్, బషీర్, సంస్థ ప్రతినిధులు వెంకట య్య, అనంత్ కుమార్, సాయి తేజ, రవితేజ, విజయలక్ష్మి, అర్చన, కృష్ణయ్య గౌడ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


వన భోజనాలు కార్యక్రమంలో పాల్గొన్న అంకిత సంస్థ ప్రతినిధులు.

# మర్పల్లి మండల కేంద్రంలోని హిందు శ్మాశానవాటిక అభివృద్ది

కాంగ్రెస్ సీనియర్నాయకులు రాములు యాదవ్,యు.నాగేష్.


శ్మాశాన వాటిక పనులు చేయిస్తున్న నాయకులు

మర్పల్లి మేర్న్యూస్ (ఫిబ్రవరి23)మర్పల్లి మండల కేంద్రలోని హిందూ శ్మాశానవాటికఅభివృద్దిలో భాగంగా అంతర్గత రొడ్డు,నీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందనీమండలకాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడెపు రాములు యాదవ్,ఉప్పరి నాగేష్,ఉప్పరిరవిందర్,శాతెల్లి రంగారెడ్డి,రాచన్న తదితరులు తెలిపారు.మండల కేంద్రంలోని శ్మాశాన వాటికను అన్ని కులాల మతాల వారు ఉపయేగించుకుంటున్నారనీ ఎంత ఆస్తీ ,పాస్తులు సంపాదించిన చివరకు ఆరు అడుగుల శ్మాశాన వాటికనే దిక్కనీ ఇందులో రాజకీయం తగదనీ అన్ని కులాల మతాల వారు సహాకరించాలనీ వారు తెలిపారు.శ్మావానవాటికలో అంతర్గత రొడ్డు,నీటి సౌకర్యం లేక అంత్యక్రియలకు వెళ్ళిన ప్రజలు,
బందువులు కనీసం కాళ్ళు,చేతులు కడుక్కొవడానికి ప్రైవేట్ వ్యక్తుల బావులు, బోర్లవద్దకు వెళ్ళే పరిస్థితి దాపురిస్తుందనీ ఈ విషయాన్ని రాష్ట్ర శాసన సభాపతి జి.ప్రసాధ్కుమార్ దృష్టికి తీసుకెళ్ళితే నా స్వంత గ్రామంలో ఏలాంటి అభివృద్ధి పనులైనా నేనుచేపడుతానీన వెంటనే రొడ్డు,నీటి సౌకర్యం గురించి నిధులు మంజూరి ఇస్తున్నట్లురాములుయాదవ్ తెలిపారు.అలాగే శ్మాశాన వాటిక చుట్టూ ప్రవహారి గోడ నిర్వాణం అతి త్వరలో చేపడుతామనీరాములుయాదవ్,నాగేష్లు తెలిపారు.అతి త్వరలో జంగల్ కటింగ్ కూడా చేపడుతామనీ వారు తెలిపారు.

# కరసేవకుడికి సన్మానం

బొంరాస్పేట్, ఫిబ్రవరి 23 (మేజర్న్యూస్): 1990లో అయోధ్య రామజన్మ భూమి కరసేవలో పాల్గొన్న బొంరాస్పేట్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాంచంద్రారెడ్డిని సన్మానించారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పు జగదీశ్వర్, నర్సిములునాయుడు, మల్లేశం, నర్సిములు ఆయనను శాలువాలతో సన్మానించారు.


రాంచంద్రారెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

# తాండూరు ప్రాంతంలో జరిగిన వివిధ ప్రోగ్రామ్స్లలల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

- పలువురు నేతలతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే


వేడుకల్లో పాల్గొన్నాఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 23): తాండూరు ప్రాంతం లొ ఆదివారం నాడు జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమలు, శుభ కార్యల్లో స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. అభివృద్ధి కార్య క్రమాలల్లో వివిధ శాఖ ల అధికారులు, శుభ కార్యక్రమాలల్లో పలువురు నేతలతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా తాండూరు.. హైదరాబాద్ రోడ్ పనులను మదనంత పూర్ గ్రామ సమీపంలో ప్రారంభం చేశారు. నలభై తొమ్మిది కోట్ల 78లక్షల రూపాయలతో ఈ రోడ్ పనులను చేపట్టానున్నారు. తాండూరు లొ జరిగిన లైన్స్ క్లబ్ గోల్డాన్ జూబ్లీ ప్రోగ్రాం లొ పాల్గొన్నారు శ్రీ భావిగి భద్రేశ్వర్ స్వామి దేవస్థానం లొ జరిగిన శివ పార్వతులకల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు పలుచోట్లా జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధు వరులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమలల్లో తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, డీసీసీబీ వైస్ చెర్మన్ రవి గౌడ్, సొసైటీ చెర్మన్ సురేందర్ రెడ్డి, నేతలు నర్సిములు, నర్సిరెడ్డి, మాదవి, తదితరులు పాల్గొన్నారు.

# పరిగి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి


చెక్కును అందజేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 23): దోమ మండలపరిధిలోని అయినా పూర్ గ్రామానికి చెందిన ఈడిగి రామచంద్రయ్య గౌడ్ నెలరోజుల నుంచి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.మొదటి విడతగా 15రోజుల కిందట రూ. 2,50,000 ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్.ఓ.సి చెక్కును పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అందజేశారు. రామచంద్రయ్య గౌడ్ కు జబ్బు పూర్తిగా తగ్గకపోవడంతో మరోసారి రూ. 2,50,000 సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్.ఓ.సి చెక్కును ఐనాపూర్ భాస్కర్ గౌడ్ కోరిక మేరకు వారి కుటుంబ సభ్యులు జనార్దన్ గౌడ్కి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనేరు ఆంజనేయులు గౌడ్, కోనేరు శ్రీను గౌడ్, కోనేరు సతీష్ గౌడ్, ఈ రవి కుమార్ గౌడ్, కోనేరు ప్రవీణ్ గౌడ్, కోనేరు చింటు గౌడ్ , కోనేరు కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డును ప్రారంభించిన కొత్తపేట ఆనంద్ సైన్యం



దోమ, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 23): దోమ మండల పరిధిలో ని మోత్కూరు గ్రామంలో మెయిన్ రోడ్డును,కొత్తపేట ఆనంద్ తన వెనకాల ఉన్న సైన్యం. పండుగల సాయన్న విగ్రహం, స్వామి వివేకానంద విగ్రహం, అంబేద్కర్ విగ్రహం పక్కనుండి పాత గ్రామపంచాయతీ వరకు ఈ రోడ్డు గ్రామానికి చాలా ముఖ్యమైనది.అందరికీ ఉపయోగకరమైందని, నాణ్యతతో ఉండాలని చెప్పేసి దగ్గరుండి పనులు చేయిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు. దాదాపు 150 మీటర్లు కలిగిన ఈ రోడ్డును అడ్డంగా 24 ఫీట్ల వెడల్పుతో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోత్కూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్తపేట ఆనందు, గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కారుకొండ చంద్రకాంత్, రామకృష్ణ ధనేశ్వర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యునానీ వైద్యం కాదు... దోచుకునే వైద్యం

- జల్ పల్లిలో యునానీ, ఆయుర్వేదిక్ ఆసుపత్రి సీజ్
- పూర్వీకుల నుంచి వచ్చిన వైద్యమని లక్షల్లో సంపాదన
- గడువు, తయారీ తేదీలు లేకుండా మందులు విక్రయం
- ఆసుపత్రిని సీజ్ చేసిన ఆయుష్ విభాగం అధికారులు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23): జల్ పల్లిలో యునాని వైద్యం పేరుతో ప్రజలను మోసం చేస్తూ లక్షలు సంపాదిస్తున్న అతావుల్లా ఆయుర్వేదిక్ యునాని ప్రైవేట్ లిమిటెడ్ ఆసుపత్రిని ఆయుష్ అధికారులు శనివారం సీజ్ చేశారు. గుండె, క్యాన్సర్, కిడ్నీ, లంగ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులను యునాని వైద్యంతో నయం చేస్తామంటూ, తమ వంశ పరంపరంగా వస్తున్న కులవృత్తి అని మాయమాటలతో ప్రజలను నమ్మిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా జల్ పల్లిలో అతాఉల్లా ఆయుర్వేదిక్ యునాని ప్రైవేట్ లిమిటెడ్ ను ఏర్పాటు చేసుకొని, లక్షల్లో సంపాదన కొనసాగిస్తున్నారు. ఆయుష్ వెలుగులోకి వచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 12వ తేదీన నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో, ఆసుపత్రిని సీజ్ చేసినట్లు ఆయుర్వేదిక్ డ్రగ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ పృధ్వీరాజ్, యునాని డ్రగ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ అనుదీప్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్ పల్లి మున్సిపాలిటీలో గత మూడు సంవత్సరాలుగా అతావుల్లా యునాని ఆయుర్వేదిక్ వైద్యం పేరుతో సంస్థను ఏర్పాటు చేసుకొని ప్రజలను మోసం చేస్తూ, క్యాన్సర్ కిడ్నీ ఉండే లంగ్స్ వంటి వ్యాధులను నయం చేస్తామంటూ ప్రజలకు మాయ మాటలు చెబుతూ జల్ పల్లిలో యునాని ఆయుర్వేదిక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరుతో పెద్ద గోదాము ఏర్పాటు చేసుకొని, అందులో చికిత్సను అందిస్తున్నారు. ఆస్పత్రికి ఎలాంటి లైసెన్స్, మందుల తయారీ గడువు తేదీలు లేకుండా పేషంట్ల రోగాలను ఆసరాగా చేసుకొని రోజుకు 200 మందికి పైగా చికిత్స అందిస్తూ, ఒక్కొక్కరి నుంచి 3వేల నుంచి 4వేల వరకు వసూలు చేస్తూ, నెలకు లక్షల్లో సంపాదిస్తున్నారు. దీంతో జల్ ల్లిలోని అతావుల్లా ఆయు ర్వేదిక్, యునాని ప్రైవేట్ లిమిటెడ్ ఆసుపత్రి పేరుతో ఆయుష్ విభాగానికి ఫిర్యాదులు అందాయి. లక్ష్మీదేవి స్థాయి డైరెక్టర్ ఆయుర్వేదిక్ డ్రగ్ ఇన్స్పెక్టర్ పృధ్వి రాజ్, యునానీ డ్రగ్ ఇన్స్పెక్టర్ అనుదీప్ బృందం ఈ నెల 12వ తేదీన ఆసుపత్రిని క్షుణ్ణంగా పరిశీలించారు.ఎలాంటి లైసెన్స్ లేకుండా మాత్రలపై తయారీ గడువు తేదీ లేకుండా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే ఆస్పత్రి యజమాన్యానికి నోటీసులు అందించారు.



ఈనెల 21వ ఏది వరకు కూడా ఆస్పత్రి యాజమాన్యం ఆయుష్ విభాగం అధికారుల నోటీసులకు స్పందించకపోవడంతో శనివారం దాడులు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న యునాని ఆయుర్వేదిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆసుపత్రిని సీజ్ చేశారు. ఇలాంటి ఆసుపత్రిలు నమ్మి ప్రజలు మోసపోయి, తమ డబ్బులను వృధా చేసుకోవద్దని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.



# నియోజక వర్గంలోని రోడ్డు బాగు చేస్తాం...

- పదేళ్ల నిరీక్షణకు మోక్ష్యం
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- రూ. 49 కోట్లతో తాండూరు – హైద్రాబాద్ రోడ్డు పనులు ప్రారంభం చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



పెద్దేముల్ మండలంలో తాండూరు– హైద్రాబాద్ రోడ్డు పనులను ప్రారంభం చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 22): తాండూరు నియోజక వర్గంలోని ప్రతి రోడ్డును బాగుచేస్తానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. అదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో తాండూరు– హైద్రాబాద్ ప్రధాన రహదారి పనులను ఆయన ప్రారంభం చేశారు. తాండూరు – వికారాబాద్ రోడ్డును అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ.49.78 కోట్ల రుపాయలను మంజురు చేయడం జరిగిందన్నారు.టెండర్లు పూర్తి కావడంతో ఎమ్మెల్యే పనులను ప్రారంభం చేశారు.అదివారం మన్‌సాన్‌పల్లి సమీపంలో యంత్రాలకు పూజలు చేసి రోడ్డు పనులు ప్రారంభం చేశారు. పనులు త్వరల్లో పూర్తి చేయాలని సంబందింత కాంట్రాక్టర్‌లను ఆదేశించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో తాండూరు నియోజక వర్గంలో రోడ్లు అన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రోడ్ల పనులు ఎక్కడ ఆపకుండా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కలు సూచించారు. మారు మూల గ్రామాల ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగటుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రవి గౌడ్, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా యువ నాయకుడు మైపాల్‌రెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, నాయకులు మల్లెశం, కోమ్ము గోపాల్‌రెడ్డి, రవి శంకర్, దివై. నర్సిములు , ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు,మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, రాధాక్రిష్ణరెడ్డితో పాటు తదితరులు పాల్గోన్నారు.



రోడ్డు మ్యాఫ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి.



జీసీబీ ఎక్కి రోడ్డు పనులు ప్రారంభం చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి





మహాశివరాత్రి పురస్కరించుకుని కీసర గుట్ట
రెడ్డి భవనము వద్ద 24,25,26,27.రోజులలో అన్నదాన కార్యక్రమం
ఉంటుందని కీసర మండల రెడ్డి సంఘం సభ్యులు తెలిపారు. నాలుగు
రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో రెడ్డి భవన నిర్మాన
దాతలందరూ భాగస్వాములై విజయవంతం చేయగలరని
కోరుతున్నారు..... కీసర, మేజర్ న్యూస్:

### విద్యార్థులు శక్తివంతులుగా

# ఎదిగే విధంగా ప్రోత్సహించాలి

- ఆడపిల్లలకు కరాటేతోనే భద్రత
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కుంగ్‌ఫులో గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే

కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 23 ): విద్యార్థులు శక్తి వంతులుగా ఎదిగే విధంగా ప్రోత్సహించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. కొందుర్గు గ్రామానికి చెందిన నహీద రాష్ట్రస్థాయి కేలోఇండియా విబాగంలో 19వ తేదిన అదిలాబాద్ జిల్లాలలో నిర్వహించిన కుంగ్‌ఫు పోటీలలోస్టేట్ గోల్డ్ మెడల్ సాధించినందుకు ఎమ్మెల్యే శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... ఎప్పుడైన ఆపద ఎదరైనప్పుడు దైర్యంతో అడుగు ముందుకేసి పోరాడేశక్తి పెంచికోవాలని పేర్కొన్నారు. కరాటే వల్ల విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెంపోందుతుందని అన్నారు. వ్యాయమ విద్య నేర్చుకోవడం పట్ల సమాజంలో వారి స్థాయిని పెంచుకుని మానవ విలువలు తెలిసేవిధంగా దోహదపడతాయి. కరాటే ద్వారా విద్యార్థులకు మానసిక, బౌతిక ఉత్సహం పెంపొందుతాయని అన్నారు. మహిళలకు ఆత్మరక్షణ కోసం కుంగ్‌ఫ ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## గురుకుల పాఠశాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రశాంతం

- మహేశ్వరం గురుకుల పాఠశాలలో 565 విద్యార్థులకు, 552 విద్యార్థులు హాజరు




పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు

కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23): తెలంగాణ గురుకుల పాఠశాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 2025–26 విద్యా సంవత్సరంలో ప్రవేశం కోసం ఆదివారం నిర్వహించిన సాంఘీక/ గిరిజన/ బీసీ సంక్షేమ గురుకులాల్లో ఐదో తరగతి రెగ్యులర్ తో పాటు,6,7,8,9 తరగతుల్లో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కోసం పరీక్ష నిర్వహించారు. కందుకూరు మండలంలోని మహేశ్వరం గురుకుల పాఠశాల కేంద్రంలో పరీక్షలు నిర్వహించగా 565 మంది విద్యార్థులకు గాను 552 విద్యార్థులు హాజరయ్యారు.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- రూ. కోటి 5 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం
- మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య



కోటపల్లి మండల కేంద్రంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన నాయకులు.

కోటపల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23): గ్రామాల ను అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డ కింది అంజయ్య అన్నారు. కోటపల్లి మండల కేంద్రంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చొరవతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద రూ. 40 లక్షలు, ఎస్సీ సబ్ ప్లాన్ కింద 65 లక్షల నిధులతో ఆదివారం శివాలయం వద్ద నుండి సిసి రోడ్డు నిర్మాణ పనులకు కోటపల్లి మాజీ సర్పంచ్ నక్కల విజయలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.,. మారుమూల గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జ్ఞానేశ్వర్, శివానంద, మాజీ ఉపసర్పంచ్ రియాజ్, సీనియర్ నాయకులు చిత్ర శేఖర్, యువ నాయకులు దినేష్, వార్డు సభ్యులు చాకలి రమేష్, పెద్దెల్లి నర్సింలు, బండి నరసింహులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## సెయింట్ మార్క్స 1999-2000సంవత్సరం

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...


పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

తాండూరు/ తాండూరు రూరల్,మేజర్న్యూస్ (ఫిబ్రవరి23)ః తాండూరులోని సెయింట్ మార్క్స హై స్కూల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1999-2000 బ్యాచ్ విద్యార్థులు 25 ఏళ్లు పూర్తి కావడంతో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు.హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై ఆంధ్ర ప్రదేశ్ లోని విశాఖపట్నం, ముంబాయి కలకత్తా,తదితర ప్రాంతాల్లో స్థిరపడిన 65 మంది పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలు మరియు ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు.చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారుచదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. రిటైర్మెంట్ అయిన పూర్వ ఉపాధ్యాయులు (1999-2000) కు ఉపాధ్యాయులు రాజు, లక్ష్మి పురుషోత్తం చారి, శౌరి రెడ్డి,రాజం, జెసిత భాస్కో, రెజీనా, జోజి రెడ్డి, పి ఏ నిర్మల, రమ్ జాన్, ఎం సేతురాజ్, భరోతోలోమియా, అమృత లక్ష్మి,రతి ప్రేమ, రోజ్లిన్, ఎల్ రోస్లిన్, ఘనంగా శాలువ, పూలమాలలతో సన్మానించారు. ముందుగా దివంగతులైన పదిమంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయురాళ్లకు ఆత్మశాంతి కోసం నివాళులర్పించారు.




# సన్ బుడోకాన్ కరాటే విద్యార్థుల ప్రతిభ

- ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్ చాంపియన్‌షిప్‌లో పతకాలు




కీసర,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 23): సరూర్‌నగర్‌లోని జీఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియం వేదికగా విజన్ మార్షల్ ఆర్ట్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్ చాంపియన్‌షిప్ పోటీల్లో సన్ బుడోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు తమ అసాధారణ ప్రతిభను చాటుకున్నారు.ఈ పోటీల్లో 16 మంది విద్యార్థులు ప్రతిష్టాత్మకంగా పోటీ పడగా, కటా ఈవెంట్‌లో అద్భుత ప్రదర్శనతో పతకాల పంట పండించారు.

**బంగారు పతకాలు:** కుమారి మనస్వి (బ్లాక్ బెల్ట్), బేబీ మనోజ్ఞ (యెల్లో బెల్ట్), ప్రీతిక్ (వైట్ బెల్ట్), బేబీ లితిక – వీరు మొదటి స్థానాన్ని సాధించి చిరస్మరణీయ విజయాన్ని అందుకున్నారు.

**వెండి పతకాలు:** కుమారి లింగాల వైష్ణవి (బ్లాక్ బెల్ట్), లింగాల సాయి చరణ్ (బ్లాక్ బెల్ట్), హరియాక్ష (వైట్ బెల్ట్) – వీరు రెండో స్థానాన్ని దక్కించుకున్నారు.

**కాంస్య పతకాలు:** మిగిలిన విద్యార్థులు మూడో స్థానంలో నిలిచి తన ప్రతిభను ప్రదర్శించారు.

ఈ గొప్ప విజయాన్ని కరాటే మాస్టర్ చీర్యాల బోడ జంగయ్య హర్షిస్తూ, తమ శిష్యుల పట్టుదల, కృషి ఫలించి విజయం సాధించారని వెల్లడించారు.ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 3,000 మంది విద్యార్థులు పాల్గొనగా, బండ్లగూడ, కుందనపల్లి గ్రామాల నుంచి శిక్షణ పొందుతున్న విద్యార్థులు మెరుగైన ప్రదర్శనతో అందరి ప్రశంసలు అందుకున్నారు.విద్యార్థుల ఈ ఘనతపై వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, మరింత ఎత్తులకు ఎదగాలని ఆకాంక్షించారు. ఆసియా చీఫ్ కరాటే మాస్టర్ పరమేష్ విజేతలను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా గొప్ప గెలుపులు సాధించాలని శుభాశీస్సులు అందజేశారు.

# విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోవద్దు

- కీసరలో వైభవంగా శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల వార్షికోత్సవం
- ముఖ్య అతిథులుగా హాజరైన జి.ఎస్.ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గుర్రం శ్రీధర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కర్రె గణేష్ లు



కీసర,మేజర్ న్యూస్:ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా సంసిద్ధం కావాలని జి.ఎస్.ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గుర్రం శ్రీధర్ రెడ్డి అన్నారు. కీసరలోని పి.ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో శ్రద్ధ ఇంటర్, స్ఫూర్తి డిగ్రీ కళాశాలల వార్షికోత్సవం, విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం కళాశాల కరెస్పాండెంట్ & చైర్మన్ ఎం.డి మధార్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జి.ఎస్.ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గుర్రం శ్రీధర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కర్రె గణేష్, కీసరగుట్ట ఆర్యవైశ్య నిత్యాన్నదాన ఉత్సవ కమిటీ చైర్మన్ రాయిల శ్రావణ్ గుప్తలు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళితే అత్యధిక మార్కులు సంపాదించవచ్చన్నారు. అనంతరం అధ్యాపకులను సత్కరించారు. కళాశాల ఏర్పడి 13 ఏళ్లు పూర్తయిందని, ఈ కళాశాలలో చదివి ఎందరో ఉన్నత స్థాయిల్లో ఉన్నారని గుర్తు చేశారు. విద్యార్థుల సాంస్కృతి ప్రదర్శనలు ఎంతగానో అక్కటుకున్నాయి. కార్యక్రమంలో కళశాల డైరెక్టర్ ఎం.డి నజీర్, లేచరల్స్ నర్సింహులు, భాస్కర్, సంతోష్ పలువురు పాల్గొన్నారు.





## పలు వివాహల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ...


పెద్దేముల్ మండల ఇందూరు గ్రామానికి చెందిన ప్రకాశం కుమారుడు రమేష్ వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి.

పెద్దేముల్, మేజర్న్యూస్( ఫిబ్రవరి 23):మండలంలో అదివారం జరిగిన పలు వివాహల కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అదివారం పెద్దేముల్ మండల ఇందూరు గ్రామానికి చెందిన కుమారుడు సంగీత- ప్రకాశం కుమాడురు రమేష్= తన్వి ,తట్టెపల్లి గ్రామాలనికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వివాహ వేడుకల్లో పాల్గొని వారిని ఆశిర్వదించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజయ్య, మాజీ సర్పంచ్‌లు శివానందం, జిల్లా యువనాయకుడు మైపాల్‌రెడ్డి మాజీ ఎంపీటీసీ గోపాల్‌రెడ్డిచ మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, నాయకులు జితేందర్‌రెడ్డి, రవి శంకర్, డివై. నర్సిములుతో పాటు తదితరులు పాల్గొన్నారు.


తట్టెపల్లి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి.

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో

## తండాల అభివృద్ధికి తోడ్పాటు...

- మాజీ సర్పంచ్ శాంతి గోపాల్
- బొజ్జ నాయక్ తాండలో ఎస్‌డిఎఫ్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం


మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న దృశ్యం.

బషీరాబాద్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23):ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో తండాల అభివృద్ధికి తోడ్పాటు లభిస్తుందని బొజ్జ నాయక్ తాండ మాజీ సర్పంచ్ శాంతి గోపాల్ తెలిపారు.మండలం పరిధిలోని బొజ్జ నాయక్ తాండ గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులతో ఐదు లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో ఐదు లక్షల నిధులు ఎస్బిఐ ద్వారా ఇవ్వ డం జరిగిందన్నారు. అదేవిధ ంగా విడతల వారీగా గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో ఆమె హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సూర్య నాయక్, రాజు నాయక్, పూజారి శంకర్ నాయక్, యువకులు రాజేందర్, హనుమంతు, లక్ష్మణ్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నెట్లో బ్రహ్మోత్సవాల టికెట్లు...



కీసర,మేజర్ న్యూస్: కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి కైంకర్యా సేవలు కోసం 26,27వ తేదీల నుంచి అంతర్జాలం ద్వారా స్లాట్ బుకింగ్ అందుబాటులో ఉంటుందని ఆలయ కమిటీ పేర్కొం ది. 25వ తేదీన స్వామి వారి కల్యాణం చేయించుకునే వారు, భక్తుల సౌకర్యార్థం వీఐపీ దర్శనం అభిషేకం కల్యాణం తదితర సేవలు స్వామివారికి చేసేందుకు ఆన్ లైన్లో బుక్ చేసుకునేందుకు https://keesaragutta.telangana.gov.in వెబ్సైట్లో స్లాట్ బుక్ చేసు కోవచ్చని తెలిపారు.